తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి  వికారాబాద్
ఆదివారం
16 నవంబర్ 2025
Follow :




### అక్రమ నిర్మాణాలపై హైకోర్టు ఆగ్రహం

అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం మోపాలని హైకోర్టు ఉన్నత ధర్మాసనం స్పష్టమైన ఆదేశాలు ఉన్నప్పటికీ హైకోర్టు ఆదేశాలను సైతం లెక్క చేయకుండా పురపాలక సంఘం అధికారులు వ్యవహరిస్తున్న తీరు విడ్డూరం. వెంటనే అక్రమ నిర్మాణాల విషయంలో అలసత్వం వహిస్తున్న అధికారులపై హైకోర్టు ఆదేశాల ఉల్లంఘన కేసుగా పేర్కొంటూ సంబంధిత అధికారులపై తగు చర్యలు గైకొనాలని ప్రజలు కోరుతున్నారు.

# గుండ్లపోచంపల్లిలో అక్రమాల గుట్టు

## పురపాల సంఘం పరిధిలో జోరుగా నిర్మాణాలు

- సర్కారు ఆదాయానికి గండి.. రెవిన్యూ ఆఫీసర్ పై ఆరోపణల వెల్లువ
- పనులు కావాలంటే శ్రీనివాస్ గౌడ్ ను మచ్చిక చేసుకోవాల్సిందే..!?
- మొద్దు నిద్రలో టౌన్ ప్లానింగ్ అధికారిణి సంజన
- పురపాలక సంఘం కమిషనర్ ఆర్.వెంకటగోపాల్ సమన్వయ లోపం
- ఇటీవల అక్రమ నిర్మాణాలపై ఆగ్రహం వ్యక్తం చేసిన హైకోర్టు

మేడ్చల్, నవంబర్ 15 (జనంసాక్షి)

మేడ్చల్ మండల పరిధిలోని గుండ్లపోచంపల్లి పురపాలక సంఘం పరిధిలో అక్రమ నిర్మాణాలు ఊపందుకుంటున్నాయి. ఈ అక్రమ నిర్మాణాలపై ఇప్పటికే మీడియాలో గొంతెత్తి చూపిస్తున్న కథనాలను సైతం తుంగలోతొక్కి అక్రమ నిర్మాణాలకు అధికారులు దగ్గరుండి సహకారం అందిస్తున్నారని పురపాలక సంఘం పరిధిలోని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ అక్రమ నిర్మాణాల వల్ల ధననష్టం, ఆస్తి నష్టంతో కొన్నిసార్లు ప్రాణ నష్టం జరిగే అవకాశాలు మెండుగా ఉంటాయి. ఇంత జరుగుతున్నా చర్యలు తీసుకోవాల్సిన టౌన్ ప్లానింగ్ అధికారిణి సంజన చర్యలు తీసుకోకపోవడం విడ్డూరం. సకాలంలో పురపాలక సంఘం కమిషనర్ వెంకటగోపాల్ స్పందించి తగు చర్యలు తీసుకోకపోవడం ఏంటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అలాగే పురపాలక సంఘం రెవెన్యూ ఆఫీసర్ శ్రీనివాస్ గౌడ్ ను మచ్చిక చేసుకుంటే అన్ని పనులు చక్కబడుతాయని అక్కడున్న అవుట్ సోర్సింగ్ సిబ్బంది గుసగుసలాడుకుంటున్నట్టు సమాచారం.

పురపాలక సంఘం రెవెన్యూ ఆఫీసర్ శ్రీనివాస్ గౌడ్ పై అనేక ఆరోపణలు ఉన్నప్పటికీ సాధారణ బదిలీలలో సైతం అక్కడి నుంచి బదిలీ కాకుండా పట్టు నిలుపుకోవడం మరింత అనుమానాలకు తావిస్తుంది. ఇంత జరుగుతున్న చర్యలు తీసుకోవాల్సిన పురపాలక సంఘం అధికారులు, స్థానిక సంస్థల విభాగపు కలెక్టర్ పరిస్థితులను చక్కబెట్టడంలో విఫలమయ్యారని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి అక్రమ నిర్మాణాలపై కొరడా జులిపించాలని ప్రజలు కోరుతున్నారు.



### పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్ అక్రమ నిర్మాణాలపై చర్యలేవి?

గుండ్లపోచంపల్లి పురపాలక సంఘం పరిధిలోని గౌడవెల్లి గ్రామంలో భారీఎత్తున నిర్మిస్తున్న పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్ అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని పురపాలక సంఘం ప్రజలు కోరుతున్నారు. ఇంత భారీ నిర్మాణం నిజంగా అధికారులకు తెలియకుండానే జరుగుతుందా అని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్ నిర్మాణంపై అధికారులు వెంటనే స్పందించి తగు చర్యలు చేపట్టాలని, అదేవిధంగా స్థానిక సంస్థల కలెక్టర్ కల్పించుకుని ఇలాంటి అక్రమ నిర్మాణాలు పునరావృతం కాకుండా చర్యలు గైకొనాలని కోరుతున్నారు.

స్కెచ్ వేసింది రెవెన్యూ ఆఫీసర్ శ్రీనివాస్ గౌడేనా..?

గుండ్ల పోచంపల్లి పురపాలక సంఘం పరిధిలో ఇంతటి భారీ అక్రమ నిర్మాణం చేస్తున్నప్పటికీ స్పందన కరువైంది. అక్రమ నిర్మాణదారులు ముందుగానే గుండ్లపోచంపల్లి పురపాలక సంఘం రెవెన్యూ ఆఫీసర్ శ్రీనివాస్ గౌడ్ ను మచ్చిక చేసుకుంటున్నట్లు సమాచారం. ఆ తర్వాతే ఈ అక్రమ నిర్మాణం జరుగుతున్నట్టు పురపాలక సంఘంలోని పలువురు ఆరోపిస్తున్నారు

## పేకాట అడితే కఠిన చర్యలు తప్పవు

- ఐదు గురు పేకాటరాయుళ్లపై కేసునమోదు
- రూ.5వేలు నగదు, పేకాట ముక్కలు స్వాధీనం
- యాలాల ఎస్ఐ విఠల్ రెడ్డి



➢లోపలి పేజీలో

## ఘనంగా ప్రపంచ డయాబెటిస్ దినోత్సవం

అవార్డుల కార్యక్రమాన్ని నిర్వహించిన మోహన్ డయాబెటిస్ సెంటర్




➢లోపలి పేజీలో

## చిన్నారుల కన్నీళ్లను తుడిచిన పట్లోళ్ల కార్తీక్ రెడ్డి



## సైబరాబాద్‌లో హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ స్పెషల్ డ్రైవ్

➢లోపలి పేజీలో



## పీర్జాదిగూడ ప్రగతికి నమూనా..!

పరిశోధన విద్యార్థులతో జరిగిన ముఖాముఖిలో మాజీ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి

# పిచ్చి మొక్కల తొలగింపు



**కేశంపేట, నవంబర్ 15 (జనంసాక్షి):** మండల పరిధిలోని దత్తాయి పల్లి గ్రామం నుండి ఇప్ప లపల్లి, వేముల నర్వ గ్రామాలకు వెళ్లే ప్రధా న రహదారికి ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను తొలగించారు. పిచ్చి మొ క్కలతో వాహనదారులు ఇబ్బందు లు పడుతుండటానికి గుర్తించిన పం చాయతీ కార్యదర్శి వెంకటేష్ డోజర్ సహాయంతో పిచ్చి మొక్కలను తీసి వేయించారు. ఈ కార్యక్రమంలో యు వ నాయకులు కానుగుల రవి ముది రాజ్, కానుగుల సత్యం ముది రాజ్, గంట్లవెల్లి కుమార్ పాల్గొన్నారు.

## మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

### మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పట్లూరి జగదీశ్వర్



**కేశంపేట, నవంబర్ 15 (జనంసాక్షి) :** మత్స్యకారుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పట్లూరి జగదీశ్వర్ అన్నారు. మండల పరిధిలోని కొత్తపేట గ్రామ పెద్ద చెరువులో మత్స్యకారులతో కలిసి జగదీశ్వర్ చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మత్స్యకారులకు ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం ఉచితంగా చేప పిల్లల పంపిణీకి శ్రీకారం చుట్టిందన్నారు. కొత్తపేట మత్స్యకార సంఘానికి 3 లక్షల 20వేల బంగారు తీగ , బొచ్చే, రవ్వ తదితర రకాల చేప పిల్లలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు చెరువులు నిండిపోవడంతో చేప పిల్లలు పెరిగేందుకు అనుకూలమైన వాతావరణం ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్యకారుల సంఘం అధ్యక్షుడు కాడే మోని జంగయ్య , ఎఫ్ డి వో సిబ్బంది ఏసుదాసు, అంబేద్కర్, యాదగిరి, మత్స్యకార సంఘం సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలి

### యువ నాయకుడు కానం ప్రేమ్ కుమార్ గౌడ్




**కేశంపేట, నవంబర్ 15 (జనంసాక్షి) :** తరగతిలో విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలని బీఆర్ఎస్ యువ నాయకులు కానం ప్రేమ్ కుమార్ గౌడ్ అన్నారు. మండల పరిధిలోని కొండారెడ్డి పల్లి గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న 16 మంది విద్యార్థుల బోర్డు ఎగ్జామ్ ఫీజును పాఠశాల ప్రధానోపాధ్యాయులు చక్రధర్ కు అందజేశారు. అనంతరం విద్యార్థులకు పరీక్ష ప్యాడ్, పెన్నులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ.. విద్యార్థులు పది పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత సాధించి పాఠశాల తో పాటు, తల్లిదండ్రులకు మంచి పేరును తీసుకురావాలన్నారు. పాఠశాల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ప్రేమ్ కుమార్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు జగన్మోహన్ రెడ్డి, పల్లె అశోక్, ఏర్పుల నరసింహ, దశరథ్, సత్యం గౌడ్, ఉదయ్ గౌడ్, శ్రీశైలం, అసిఫ్, మాదవ్, సురేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అయ్యప్ప నామ స్మరణతో మరుమోగిన మోరంగపల్లి అనంతగిరి పుణ్యక్షేత్రం

### మాజీ ఎంపీపీ ఒగ్గు మల్లయ్య యాదవ్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమం



**మోమిన్ పేట నవంబర్ 15 (జనంసాక్షి):** స్వామియే శరణమయ్యప్ప స్వామి శరణం అయ్యప్ప శరణం అంటూ అయ్యప్ప నామ స్మరణతో మోరంగపల్లి అనంతగిరి పుణ్యక్షేత్రం మర్మోగింది శనివారం మోమిన్ పేట మాజీ ఎంపీపీ ఒగ్గు మల్లయ్య యాదవ్ ఆధ్వర్యంలో ధర్మశాస్త్ర సన్నిధానం లో అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ ఒగ్గు మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అయ్యప్ప స్వాములకు శివ స్వాములకు హిందూ ముస్లిం సోదరులకు అన్నదానం చేయించడం మహాపుణ్య కార్యక్రమము అని భావించి ప్రతి ఏటా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నానని ఆయన తెలిపారు అన్ని దానాల కంటే అన్నదానం గొప్పదని తన సంపాదనలో కొంత భాగం దైవ కార్యక్రమాలకు ఖర్చు చేస్తున్నానని భగవంతుడి కృపతో తనను అన్ని విధాల ఆదుకున్న ఆ భగవంతున్ని రుణపడి ఉంటానని ఆయన పేర్కొన్నారు అయ్యప్ప స్వామి దీక్ష చాలా కఠోరమైనదని దీనిని పాటించడం సామాన్యుల వల్ల కాదని ఆయన సూచించారు మానవుడు ప్రతి ఒక్కరు దైవచింతన కలిగి ఉంటే మనసు ప్రశాంతతత ఉల్లాపంగా ఉంటారని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో గురు స్వాములు శ్రీనివాస్ రెడ్డి తిరుపతి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి సుధాకర్ శివకుమార్ యాదవ్ జనార్ధన్ రెడ్డి బలవంత రెడ్డి వెంకట్ రెడ్డి ఒగ్గు మల్లయ్య ఒగ్గు మల్లయ్య గణేష్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బాలల దినోత్సవంలో పాల్గొన్న రజిత పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్ నవంబర్ 15 (జనంసాక్షి):** బాలల దినోత్సవం సందర్భంగా ఉప్పల్ సర్ మౌంట్ స్కూల్ లో చైర్మెన్ బాణాల విజయేందర్ డైరెక్టర్ శ్రావ్య రెడ్డి,ప్రిన్సిపాల్ చైతన్య మురళి పాఠశాలలోని విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి జరుపుకున్న బాలల దినోత్సవంలో పాల్గొన్న ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి బాలల దినోత్సవం సందర్భంగా పాఠశాల చిన్నారులతో కలిసి వారితో ఆనందంగా సమయాన్ని గడిపిన రజిత పరమేశ్వర్రెడ్డి . ఈ సందర్భంగా కార్పొరేటర్ గారు మాట్లాడుతూ పిల్లలు దేశ భవిష్యత్తు మాత్రమే కాదు, మన ఇళ్ల ఆనందం, సమాజానికి వెలుగు అని అన్నారు. ప్రతి బిడ్డకు నాణ్యమైన విద్య, అవకాశాలు అందేలా రేవంత్ రెడ్డి గారు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.పిల్లలు చదువులో, క్రీడల్లో, సంస్కారాలలో ముందుకు సాగాలని కోరారు .

## నార్సింగి సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్‌లో అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**రాజేంద్రనగర్, నవంబర్ 15 (జనంసాక్షి):** నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాలను రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రాంగణంలో నార్సింగి మున్సిపాలిటీ నిధులతో రూ.10 లక్షల వ్యయంతో పింక్ టాయిలెట్స్ నిర్మాణం, వంశీ రామ్ వినీల్ వెంచర్స్ సిఎస్ఆర్ నిధులతో రూ.10 లక్షలతో 60 వేల లీటర్ల సామర్థ్యం గల సంపు, సాకీ టెక్నాలజీ ప్రైవేట్ లిమిటెడ్ ఎస్సార్ ఇన్నోవేషన్ కేజీ రెడ్డి కాలేజ్ భాగస్వామ్యంతో ఏర్పాటు చేసిన ఇన్సినిరేటర్లను అధికారికంగా ప్రారంభిం చారు. ఈ కార్యక్రమానికి నార్సింగి, గుడిమల్కాపూర్ ఏఎంసీ చైర్మన్లు కోట వేణు గౌడ్, తలారి మల్లేష్, మున్సిపల్ కమిషనర్ టి. కృష్ణ మోహన్ రెడ్డి, డిఈఈ నరేష్ కుమార్, ఏఈ శ్రీనివాస్, మాజీ వైస్ ఛైర్మన్ జి. వెంకటేష్ యాదవ్, మాజీ కౌన్సిలర్ ఉషారాణి, మున్సిపల్ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు స్థానికులు పాల్గొన్నారు.



## ఉప్పల్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి కృషి

- పలు అభివృద్ధి పనులను పరిశీలించిన ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి




**ఉప్పల్ నవంబర్ 15 (జనంసాక్షి):** ఉప్పల్ నియోజకవర్గం సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నట్టుగా నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచా ర్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఉప్పల్ డివిజన్ న్యూ విజయపురి కాలనీలో రూ.కోటి 83 లక్షల నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను శనివారం పరమేశ్వర్ రెడ్డి పరిశీలించారు. ఇదే కాకుండా ఇటీవల కార్పొరేటర్ రజితాపరమేశ్వర్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం న్యూ విజయపురి కాలనీలో డ్రైనేజీ నిర్మాణం, కొత్త మంచినీటి పైపు లైన్లు ఏర్పాటు పనులు సైతం ప్రారంభం అయ్యాయి. ఈ పనులను పరమేశ్వర్ రెడ్డి పరిశీలించి ఉప్పల్ నీయో జకవర్గంలోని అన్ని కాలనీలలో సీసీ రోడ్లు, డ్రైనేజీలను, మంచి నీటి పైపు లైన్ల నిర్మాణాలను చేస్తున్నట్టుగా చెప్పారు. ఈ కార్యక్రమంలో తెల్కల మోహన్ రెడ్డి,న్యూ విజయ్ పూరి కాలనీ అధ్యక్షులు లేల్లాల వెంకటేష్,పబ్బు నర్సింహా, లింగంపల్లి రామకృష్ణ,సల్ల ప్రభాకర్ రెడ్డి,పి వి పాపయ్య, పెద్దోళ్ల నాగి రెడ్డి, రాసా శంకరయ్య, శియావ న్నరాయణ, పూస సత్తయ్య, భాస్కర్, దానయ్య, కురమా నర్సింహా, సి ఎహె వెంకటేశ్వర్ రావు,అలుగుల అనీల్ కుమార్,కాటేపల్లి విజయ్ కుమార్,ఈగ రాజేష్, కుశంగల సతీష్,కాసోజు సతీష్,సి ఎహె పద్మ , సుమిత్ర , సావిత్రి , అండాలు పాల్గొన్నారు.

## మత్స్యకారుల ఆర్థిక అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం

### యువ నాయకులు పల్లె బాలేశ్వర్

**కేశంపేట, నవంబర్ 15 (జనంసాక్షి) :** మత్స్యకారుల ఆర్థిక అభివృద్దే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని యువ నాయకులు పల్లె బాలేశ్వర్ అన్నారు. మండల పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామ పెద్ద చెరువులో ఎంపీడీవో రవిచంద్ర కుమార్ రెడ్డి, యువ నాయకులు కానం ప్రేమ్ కుమార్ గౌడ్, ముదిరాజ్ సంఘం సభ్యులతో కలిసి చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా బాలేశ్వర్ మాట్లాడుతూ.. మత్స్యకారులకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం చేప పిల్లలను ఉచితంగా పంపిణీ చేస్తుందన్నారు. ప్రేమ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ... చేపల వేటనే జీవనోపాధిగా చేసుకొని జీవిస్తున్న మత్స్యకారులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి స్వరూప్, మాజీ సర్పంచ్ రాజు, వెంకటయ్య ఏర్పుల, సత్యయ్య, ఎర్పుల లింగం, పాపయ్య, మల్లేష్ గౌడ్, సూరం శేఖర్ , ఉదయ్ కుమార్ గౌడ్, కరుణాకర్ రెడ్డి , ఆంజనేయులు , శ్రీకాంత్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థినులకు భద్రతా విద్య ఎంతో అవసరం



**తాండూరు నవంబర్ 15(జనంసాక్షి):** పిల్లల భద్రతా వారోత్సవాల్లో భాగంగా లెర్నింగ్ స్పేస్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ తమ సురక్ష ఔర్ సమ్మాన్ కార్యక్రమాన్ని శనివారం తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్స్ , జూనియర్ కాలేజ్ ఫర్ గర్ల్స్ (టిజిఆర్ ఎస్‌జెసి), తాండూరులో ప్రారంభించారు.ఎల్ఎస్ఎఫ్ డైరెక్టర్ శ్రీదేవి పుట్టా, ఫెసిలిటేటర్లు శ్రీనివాస్ , రాజేశ్వరిలతో కలిసి ఈ ప్రారంభోత్సవానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా గంగా అరుణ ఫౌండేషన్ మద్దతుతో లెర్నింగ్ స్పేస్ ఫౌండేషన్ రాబోయే కొన్ని నెలల్లో విద్యార్థులను వ్యక్తిగత భద్రతా నైపుణ్యాలపై అవగాహన కలిగిస్తారు. సమావేశాన్ని ఉద్దేశించి డైరెక్టర్ శ్రీదేవి పుట్టా మాట్లాడుతూ, లెర్నింగ్ స్పేస్ ఫౌండేషన్ పిల్లలు మరియు మహిళలకు భద్రత, విద్య ,ఆరోగ్యాన్ని పెంపొందించడానికి పనిచేస్తున్న ఒక స్వచ్ఛంద సంస్థ అని, అనేక కార్యక్రమాల ద్వారా ఇప్పటివరకు 76,000 మంది పిల్లలు మరియు 42,000 మంది పెద్దలకు తమ సహకారాన్ని అందించమని ఆమె తెలిపారు. పిల్లలకు భద్రతా విద్య కోసం పెరుగుతున్న అవసరాన్ని నొక్కి చెప్పారు. టిజీఆర్ ఎస్ జే సి విద్యార్థులతో కలిసి పనిచేసే అవకాశాన్ని ఎల్ఎస్ఎఫ్ కు కల్పించినందుకు గంగా అరుణ ఫౌండేషన్ నుండి జానకిరామ్ , పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రవీణ రెడ్డి కి, ఇతర ప్రముఖులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. సహాయక సంస్థకు ప్రాతినిధ్యం వహిస్తూ, పాఠశాలలో సురక్ష ఔర్ సమ్మాన్ కార్యక్రమాన్ని నిర్వహించడానికి తమ ఆహ్వానాన్ని మన్నించి, తమతో భాగస్వామ్యులైనందుకు గంగ అరుణ ఫౌండేషన్ ప్రతినిధి జానకిరామ్ ఎల్ఎస్ఎఫ్ ను అభినందిం చారు.పిల్లలపై అవాంఛనీయ సంఘటనలు పెరుగుతున్న ప్రస్తుత వాతావరణంలో పిల్లలకు భద్రతా విద్య చాలా అవసరమని, ఎల్ఎస్ఎఫ్ సేవలు అభినందనీయమని కార్యక్రమం పాఠశాల ప్రిన్సిపాల్ ప్రవీణ రెడ్డి అభిప్రాయం వ్యక్తం చేశారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో నవీన్ యాదవ్ గెలుపు పట్ల హర్షం



**మోమిన్ పేట నవంబర్ 15 (జనంసాక్షి):** జూబ్లీహిల్స్ నియోజవర్గం ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నవీన్ యాదవ్ గెలుపు పట్ల జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వేమారెడ్డి మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి పులిగారి బాబు హర్షం వ్యక్తం చేశారు. శనివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వేమారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి పులిగారి బాబు వేర్వేరు ప్రకటనలో మాట్లాడుతూ జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ నవీన్ యాదవ్ పైన సోషల్ మీడియా వేదిక గా అనేక దుష్ప్రచారాలు చేసిన కూడా జూబ్లీహిల్స్ నియోజకవర్గం ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి నవీన్ యాదవ్ ను 25 వేల మెజారిటీతో గెలిపించడం ఆనంద దాయకమని అన్నారు. ఉప ఎన్నికల్లో పాల్గొని కాంగ్రెస్ పార్టీ విజయానికి దోహద పడ్డ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, సహచర మంత్రులు అడ్డూరి లక్ష్మణ్, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్, వివేక్, తుమ్మల నాగేశ్వరరావు మరియు కవులు, కళాకారులు, మేధావులకు ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. రాబోయే 10 ఏండ్ల వరకు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందని అశాభావం వ్యక్తం చేశారు.

## అయ్యప్పనామస్మరణతోమారుమోగిన మహా పడిపూజ

### కనకమామిడిలో 25వ అయ్యప్ప పూజ..

**మొయినాబాద్ నవంబర్ 15 (జనంసాక్షి):**స్వామి శరణం అయ్యప్ప శరణం స్వామియే శరణం అంటూ కనకమామిడి అయ్యప్ప గుట్టపై అయ్యప్ప నామస్మరణం మారుమోగింది కనకమామిడి గ్రామానికి చెందిన కుంటి సంపూర్ణ వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో 25వ మహా పడిపూజను ఘనంగా నిర్వహించారు శనివారము మండల పరిధిలోని కనకమామిడి గుట్టపై అయ్యప్ప దేవాలయంలో మహా పడిపూజను గురుస్వామి రామచందర్ పూజ విధానమును నిర్వహించగా ఈ పూజ కార్యక్రమాన్ని సంపూర్ణ వెంకటరెడ్డి ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా అయ్యప్ప నామస్మరణం భజన కీర్తనలతో అందర్నీ ఆకట్టుకుంది జాతీయ రహదారి హైదరాబాద్ బీజాపూర్ ఆనుకొని ఉన్న ఈ అయ్యప్ప దేవాలయం దేవాలయంలో ఈ అయ్యప్ప పూజను ఘనంగా నిర్వహించారు దీంతో అయ్యప్ప నామస్వాగతం మారములగింది ఈ సందర్భంగా గురుస్వామి పూజా విధానాన్ని గణపతి పూజతో ప్రారంభించి కుమారస్వామి పూజ నిర్వహించి అయ్యప్ప స్వామికి పూలు పండ్లు నైవేద్యం నూతన వస్త్రాలు సమర్పించి మహా మంగళహారతి సమర్పించారు అనంతరం 18 మెట్లపై ఏర్పాటుచేసిన కర్పూర హారతిని కుంటి సంపూర్ణ వెంకట్ రెడ్డి కుటుంబ సభ్యులు వెలిగించారు దీంతో అయ్యప్ప ఆలయ ప్రాంగణం నామస్మరణతో మారుమయింది వివిధ ప్రాంతాల నుంచి పైలాజిమంది భక్తులు పాల్గొని స్వామివారి దర్శనంతో పాటు అన్నప్రసాదం పాల్గొన్నారు రాష్ట్ర బిఆర్ఎస్ సీనియర్ నాయక ులు కొంపల్లి అనంతరెడ్డి ఆయా పార్టీల నాయకులు వివిధ గ్రామాల అయ్యప్ప స్వాములు ఆయా ప్రాంతాల నుంచి పెద ఎతున తరలి రావడంతో ఆలయ ప్రాంగణం భకులతో కిటకిటలాడింది.



## విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి



**కొందుర్గు నవంబర్ 15 (జనంసాక్షి):** విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి చెందిన సంఘటన కొందుర్గు మండలం పులుసు మామిడి గ్రామంలో చోటు చేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పులుసు మామిడి గ్రామానికి చెందిన రెడ్డి నర్సింలు (43) కొందుర్గు మండలంలోని పులుసు మామిడి గ్రామంలో తమ వ్యవసాయ భూమిలో బోరు మోటార్ పని చేయడం లేదని శుక్రవారం ట్రాన్స్ ఫార్మర్ వద్దకు వెళ్లి ప్రమాద వశాత్తు విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందిన ఘటన శనివారం ఆలస్యంగా వెలుగుచూసింది. చుట్టుపక్కల రైతులకు నర్సింలు మృతి చెందినట్లు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. కుటుంబ సభ్యుల సమాచారం మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రవీందర్ నాయక్ తెలిపారు. ఒక్కసారిగా ఆ కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది. నర్సింలు మరణంతో ఒక్క పులుసుమామిడి గ్రామంలో విషాదఛాయలుచోటు చేసుకున్నాయి.

## తెలంగాణ ఆల్ పెన్షనర్స్ రిటైర్డ్ వర్కర్స్ అసోసియేషన్ బాచుపల్లి మండల కమిటీ నూతన కమిటీ ఎన్నిక

**నిజాంపేట్ నవంబర్ 15(జనంసాక్షి):** తెలంగాణా ఆల్ పెన్షనర్ల రిటైర్డ్ పర్సన్స్ అసోషియేషన్ బాచుపల్లి మండల మహాసభ ప్రగతినగర్ లోని సుందరయ్య భవనం హాలులో శుక్రవారం సాయంత్రం. 6 గంటలకు జి. వెంకటరాజం అధ్యక్షతన నిర్వహించారు. . మహాసభకు సుమారు 50 మంది పెన్షనర్లు హాజరయ్యారు. మహాసభకు రాష్ట్ర అధ్యక్షులు పి.నారాయణరెడ్డి, జిల్లా అధ్యక్షులు చెన్న కేశవులు ఉపాధ్యక్షులు.. విజయకుమార్, ప్రధాన కార్యదర్శి బాలగంగాధరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు కె. శంకరరావు హాజరయ్యారు. మహాసభ లో రాష్ట్ర అధ్యక్షులు నారాయణరెడ్డిగారు మాట్లాడుతూ పెన్షన్ పెరుగుదలకు మరింత చురుకుగా పోరాటం చేయవలసి వున్నదని దానికోరకు సభ్యత్వం ఎక్కువగా చేర్చవలసి వున్నదని, అనేక సంవత్సరాలుగా అపరిష్కృతంగా నెలకొన్న సమస్యలు పరిష్కారం కావాలంటే చిన్నారు పెన్షనర్లు అందరూ మరింత ఐక్యత కోసం భలంపెంచుకుని ఐక్యంగా పోరాటం చేయడం ద్వారానే సమస్య పరిష్కారము అవుతుందని వివరించారు. మహాసభలో జిల్లా వివిధ నాయకులు నాయకులందరూ మాట్లాడారు. అనంతరం బాచుపల్లి మండల నూతన కమిటీని 15 మందితో కార్యవర్గం ఎన్నికయ్యింది. నూతన కమిటీకి అధ్యక్షులుగా జి వెంకటరాజం ప్రధానకార్యదర్శిగా అక్బర్ అలీ ఖాన్ , కోశాధికారిగా ఎన్ కృష్ణయ్య ఎన్నికయ్యారు.ఉపాధ్యక్షులు గా నాగభూషణం , సాధనాల వెంకట స్వామి నాయుడు , సహాయ కార్యదర్శులుగా రాంలక్ష్మిరెడ్డి , ఆర్గనైజ్ సెక్రటరీ గా షేక్ అమీర్ భాష , జి సారయ్య , ఆర్ అమరేందర్,సోషల్ మీడియా భాద్యతలు వి శ్రీనివాసరావు, ఎగ్జికుటివ్ సభ్యులుగా జీ అనంతయ్య, పీవీ రామారావు పాల్గొన్నారు.




## వృద్దులకి దుప్పట్లు పంపిణీ

### తాండూర్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు శరణు బసప్ప



**తాండూరు నవంబర్ 15(జనంసాక్షి):** చలికాలాన్ని దృష్టిలో పెట్టుకొని అరవై మంది వృద్దులకి దుప్పట్లు పంపిణీ క్లబ్ ద్వారా సామాజిక సేవా కార్యక్రమాలు లయన్స్ క్లబ్ అధ్యక్షులు శరణు బసప్ప పేర్కొన్నారు. శనివారం యాలాల మండలంలోని కొకట్ గ్రామంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు శరణు బసప్ప,దుప్పట్ల విరాళా దాత చంద్రకాంత్ చారి ఆధ్వర్యంలో అరవై మంది వృద్దులకి తాండూర్ లో పెరుగుతున్న చలి తీవ్రతను దృష్టిలో పెట్టుకుని వారికి దుప్పట్లు (రగ్గులు) ప్రదానం చేశారు.అదేవిదంగా ప్రతి నెల రెండవ గురువారం, నాల్గవ గురువారం ఉచిత కంటి వైద్య శిబిరం తాండూర్ పట్టణంలోని రైన్ బో ఆసుపత్రిలో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ అవకాశాన్ని తాండూర్ నియోజకవవర్గ ప్రజలు వినియోగించు కోవాలని ఆయన కోరారు.అనంతరం అధ్యక్షులు ఆర్. శరణు బసప్ప మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ద్వారా సామాజిక సేవా కార్యక్రమాలను నియోజకవర్గంలో అందించనున్నట్లు స్పష్టం చేశారు. కార్యక్రమంలో ట్రేజరర్ గౌరీ శంకర్, సీనియర్ సభ్యులు చంద్ర కాంత్ చారి(దుప్పట్ల విరాళ దాత) గ్రామ కార్యదర్శి సుధాకర్,మాజీ సర్పంచ్‌లు నారాయణ రెడ్డి, బజరప్ప,మాజీ వి ఆర్ ఓ శ్రీనివాస్ రెడ్డి,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతినగర్‌లో ఘనంగా జరిగిన భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి



**నిజాంపేట్ నవంబర్ 15(జనంసాక్షి):** భారతీయ వనవాసీల స్వాతంత్ర్య సమరయోధుడు, జానపద నాయకుడు భగవాన్ బిర్సా ముండా 150వ జయంతిని నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధి ప్రగతినగర్ లో డాక్టర్ ఎంఎస్ రాజు ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. మహనీయులు బిర్సా ముండా చిత్రపటానికి పూలదండలు వేసి, పూలతో పూజించి, బిర్సా ముండా మార్గంలో పయనిస్తామని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, ఆంగ్లేయుల దుష్టపాలన నుండి భారతదేశాన్ని విముక్తం చేయడానికి పోరాటం చేసిన యోధులలో పేరెన్నిక కన్న వాడు బిర్సా ముండా అని కొనియాడారు. జీవించినది అతి కొద్ది కాలమైనా అనంతమైన చరిత్రను సృష్టించుకున్నాడని, పాతిక సంవత్సరాల వయసులోనే మరణించినప్పటికీ, జనజాతి ప్రజల హృద యాల్లో భగవాన్ బిర్సా ముండా”గా చిరస్మరణీయంగా నిలిచారని అని పేర్కొన్నారు. చిన్న వయసులోనే వనవాసీల హక్కుల కోసం, పోరాడారు అని తెలిపారు . డాక్టర్ ఎమ్ఆర్ఎస్ రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్ర మంలో చెన్నా రెడ్డి, రచ్చ చక్రధర్, రామారావు, జి ఆర్ కే మూర్తి, రామనారాయణ, సత్య కాటేపల్లి, బండి చంద్ర శేఖర్, రంగనాథ్, సుధాకర్, ప్రభాకర్, మధుసూదన్, ఫణి, బాలాజీ నాయక్, వంశీ వర్ధన్, జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.

## అనాధ చిన్నారులకు చేవెళ్ల పాత్రికేయుల అండ



**యాలాల నవంబర్ 15 (జనంసాక్షి) :** చేవెళ్ల సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో యాలాల మండలం హాజీపూర్ గ్రామానికి చెందిన లక్ష్మి, బందప్ప భార్యాభర్తలు ఇద్దరు మరణించిన విషయం తెలిసిందే.దీంతో ఇద్దరు చిన్నారులు అనాదలుగా మారారు.శనివారం చేవెళ్ల నియోజకవర్గానికి చెందిన విలేకరులు హాజీపూర్ గ్రామానికి వెళ్లి ఇద్దరు చిన్నారులను పరామర్శించారు.తమవంతు గారూ. 68,600లు అందజేశారు.అదైర్యపడవద్దని బరోసాకల్పించారు.

### ఆశాలపై పని భారం తగ్గించి

## 18 వేల ఫిక్స్డ్ వేతనం అమలు చేయాలి

### మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఎం.రేవతి కళ్యాణి



**కాప్రా నవంబర్ 15 (జనంసాక్షి)** : ఆశా వర్కర్లపై పని బారం తగ్గించడంతో పాటు 18 వేల రూపాయల ఫిక్స్డ్ వేతనం అమలు చేయాలని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటీయూ) మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఎం.రేవతి కళ్యాణి డిమాండ్ చేశారు. చర్లపల్లి యూపీఎస్సీలో శనివారం నిర్వహించిన ఆశా యూనియన్ జనరల్ బాడీ సమావేశంలో రేవతి కళ్యాణి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆశా వర్కర్లపై అవసరం లేని పని బారం, టార్గెట్లు పెంచడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఆశాల నుంచి ఆన్లైన్ పనులు తీసుకోవాలంటే, అందుకు సరిపడా పారితోషికం, తగిన శిక్షణ, ట్యాబ్‌లు లేదా స్మార్ట్‌ఫోన్లు, నెట్ రీఛార్జ్ వంటి సౌకర్యాలు కల్పించాల్సిందేనని సూచించారు. అధికారుల వేధింపులు పెరుగుతున్న నేపథ్యంలో ఆశాలు మానసికంగా ధైర్యంగా ఉండాలని, అపోహలకు లోను కాకుండా సమస్యలపై కట్టుబడి పోరాటం చేయాల్సిన అవసరం ఉందని రేవతి కళ్యాణి పిలుపునిచ్చారు. సమస్యల పరిష్కారానికి పోరాటమే మార్గమని ఆమె స్పష్టం చేశారు. సమావేశంలో చర్లపల్లి యూపీఎస్సీకి చెందిన అనేకమంది ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి
- రాగన్నగూడలో ఏవీఎస్ మల్టీస్పెషాల్టీ హాస్పిటల్ ప్రారంభం



**ఇబ్రహీంపట్నం, నవంబర్ 15(జనంసాక్షి):** తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని రాగన్న గూడ పరిధిలో నూతనంగా నెలకొల్పిన ఏవీఎస్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ను ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, నిర్వాహకులు తిరుమల్ రెడ్డి, మల్లారెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..పట్నం ప్రజలతో పాటు వివిధ జిల్లాల నుండి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. వ్యాపార ఆలోచన లేకుండా ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు హాస్పిటల్ నిర్వాహకులు పాల్గొన్నారు.

## ఘనంగా హైదర్‌షాకోట్ శాంతినగర్‌లో

### విగ్రహ ప్రతిష్ట మహోత్సవం



**రాజేంద్రనగర్, నవంబర్15 (జనంసాక్షి):** బండ్లగూడ జాగీర్ మున్సిపాల్ కార్పొరేషన్ పరిధిలోని హైదర్‌షాకోట్ శాంతినగర్ కాలనీలో శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం ప్రాంగణంలో లక్ష్మీ గణపతి రామలింగేశ్వర స్వామి దేవతా మూర్తుల విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం భక్తి శ్రద్ధల మధ్య విజయవంతంగా జరిగి ంది. వేద పండితులు శాస్త్రోక్త పూజలు, హోమాల నడుమ జరిగిన ఈ మహోత్సవంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని దర్శనములు పొందారు. ఈ ప్రతిష్టాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాసన సభ్యులు ప్రకాశ్ గౌడ్ హాజరై దేవాలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని అన్నారు.ఈ కార్యక్ర మంలో కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ సంతోషి రాజి రెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లేష్ ముదిరాజ్, పిఎసిఎస్ చైర్మన్ రాందాస్ ముదిరాజ్, 16వ వార్డు ఇంచార్జి టింకు రెడ్డి, మాజీ ఎంపీటీసీ సంతోష్ ముదిరాజ్, మాజీ వార్డు సభ్యుడు రవికాంత్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. భక్తుల సందోహంతో దేవాలయ ప్రాంతం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది.

# హరిహరుల సుతుడే అయ్యప్ప ఆడియో ఆవిష్కరణలి

- జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి
- కుమ్మరి రామచందర్ గురు స్వామి
- సీనియర్ జర్నలిస్ట్ రెడ్డి మోని యాదయ్య



**మొయినాబాద్ నవంబర్ 15 (జనంసాక్షి):** హరిహరుల సుతుడే అయ్యప్ప ఈ అవని పైన ఆశ్చర్యంగా వెలిసినాడే అయ్యప్ప అంటూ నూతనంగా ఆడియో ఆవిష్కరణ కుమ్మరి రామచంద్ర గురుస్వామి, కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, మోని యాదయ్య, గార్ల చేతుల మీదుగా మొయినాబాద్ మండల పరిధిలో శనివారం నాడు కనకమామిడి అయ్యప్ప స్వామి దేవాలయంలో కనకమామిడి గ్రామానికి చెందిన కుంటి వెంకట్ రెడ్డి ఏర్పాటుచేసిన మహాపడిపూజ కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా అలిండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బేగరి రాజు నిర్మాతగా రచన గానం తలారి శ్రీనివాస్ ఏర్పాటు చేసిన సిడి ఆడియో ఆవిష్కరణ చేయడం జరిగింది. ముఖ్య అతిధితులు కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ కార్తీక మాసంలో ప్రతిఏటా అయ్యప్పమాల ధరించి నిష్ఠ నియమాలతో అంకిత భావంతో 41 దీక్షలు పూర్తిచేసుకుని శబరిమలలో కొలువుదీరిన మణికంఠుని దర్శనం చేసుకుంటారు ఈ సందర్భంగా అయ్యప్ప చరిత్రను ఒక పాట రూపంలో చిత్రీకరించి భక్తులకు అర్థం అయ్యేవిధంగా రూపొందించిన నిర్మాత బేగరి రాజు రచన గానం తలారి శ్రీనివాస్ కళాకారులను అందరూ ప్రశంసించారు ఈ కార్యక్రమంలో కుమ్మరి జనార్దన్, రాజు గౌడ్, కొట్టం సంపత్ కుమార్, అవుసుల శేఖర్ చారి, చాకలి యాదయ్య,రాజు నాయక్, భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

# అన్నదానం - మహాదానం

### కొండా విజయ్ కుమార్



**శేరిలింగంపల్లి, నవంబర్ 15 (జనంసాక్షి)** : దానాలలోకెల్లా అన్నదానం ఎంతో గొప్పదని, ఆకలితో అలమటిం చే అన్నార్తులకు ఒక పూట భోజనం అందించడం గొప్ప అను భూతిని అందిస్తుందని హెూప్ ఫౌండే షన్ చైర్మన్ కొండ విజయ కుమార్ చైర్మన్ కొండ విజయకుమార్ పేర్కొ న్నారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వ హిస్తున్న అన్నదాన కార్యక్రమం శనివారంతో 158వ వారాని కి చేరుకుంది. ఈ క్రమంలో చైర్మన్ కొండా విజయ్ కుమార్ ఆయన చేతుల మీదుగా అన్న వితరణ కార్యక్రమాన్ని ప్రారం భించా రు. ఈ సందర్భంగా మాట్లా డుతూ ప్రతి మనిషికి క్షుద్బాధ ఉంటుందని, ఆకలి గా ఉన్నవారికి పట్టెడన్నం అందించడం తనకు కలిగిన అదృష్టంగా ఆయన అభివర్ణించారు. హెూప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి శనివారం నిర్వహిస్తున్న అన్న వితరణ కార్యక్రమం 158వ వారానికి చేరుకో వడం ఒక గొప్ప అను భూతిని కలిగిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 3 వేల మందికి హెూప్ వాలంటీర్లు ఏలాంటి ఇబ్బందులు లేకుండా భోజన వసతి కల్పించడం జరిగింది. ప్రతి శనివారం ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిరాటంకంగా కనీసం 2 వేల మందికి పైగా అన్నార్తులకు ఉచిత భోజన సదుపా యాన్ని కల్పించడం హర్షించదగ్గ విషయమని, ఇదే సమయంలో ఎంతో ఓర్పు, లక్ష్యసాధనకై ఎలాంటి కష్టాన్నైనా లెక్కచేయని వైనం అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో హెూప్ ఫౌండేషన్ సభ్యులు,లయన్స్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బాలాజీ సీతారాం మిఠాయి బండారు ను

### ప్రారంభించిన కార్పొరేటర్లు



**హయత్ నగర్, నవంబర్ 15 (జనంసాక్షి):** హయత్ నగర్ కుంట్లూర్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసినా బాలాజీ సీతారాం మిఠాయి బండారు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహా రెడ్డి లు పాల్గొని, ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన ప్రాంతాల్లో నాణ్యమైన, శుద్ధమైన స్వీట్లు అందించే దుకాణాలు పెరగడం చాలా సంతోషకరమైన విషయం. అని వారు అన్నారు. వ్యాపారవేత్తలు శుభ్రత, నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ ప్రజలకు ఉత్తమమైన సేవలు అందించాలని కోరుకుంటున్నామాని వారు తెలిపారు. చిన్న తరహా వ్యాపారాలను ప్రోత్సహించడం స్థానిక అభివృద్ధికి దోహదం చేస్తుందనీ, యువత వ్యాపార రంగంలో ముందుకు రావాలని మేము ఆశిస్తున్నాము వారు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి భాస్కర్, హయత్ నగర్ డివిజన్ బీజేపీ డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీనివాస్, జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి పారంద మహేష్, జీబ్రాన్, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు అధికారుల దృష్టికి తేవాలి

### మున్సిపల్ కమిషనర్ బి.యాదగిరి



**తాండూరు నవంబర్ 15(జనంసాక్షి):** సమస్యలు ఎక్కడైనా ఉంటే అధికారులు దృష్టికి తేవాలని నష్టపరచవద్దని, నష్టపరిచే విధంగా ఉంటే చట్టపరంగా చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని మున్సిపల్ కమిషనర్ బి యాదగిరి హెచ్చరించారు. శనివారం తాండూరు పట్టణం రాయల్ కాంట వద్ద రోడ్డుని అకారణంగా తవ్వి ప్రజలకు ఇబ్బందులు కలిగించారని దానివల్ల ప్రజలకు ఇబ్బందులు ఏర్పడ్డాయని, అంతేకాకుండా ప్రభుత్వ ఆస్తికి నష్టం జరిగిందని ఆయన చెప్పారు. మునుముందు సమస్యలు ఏమైనా ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకొచ్చి చర్చించాలని ఆయన సూచించారు.

## ప్రేమ్ రాజ్ ని రాష్ట్ర అధ్యక్షుడి పరామర్శ



**రాజేంద్రనగర్, నవంబర్ 15(జనంసాక్షి):** బీజేపీ సీనియర్ నాయకుడు డాక్టర్ ప్రేమ్ రాజు హైదరాబాద్ కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నేపథ్యంలో, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు ఆయన్ను సందర్శించి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వైద్యులతో మాట్లాడి చికిత్స పురోగతిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి వై. శ్రీధర్, నాయకులు మల్లేష్ యాదవ్, ఈ వేణుగోపాల్, పరామర్శించి ధైర్యం చెప్పారు.

## తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారులకు చేవెళ్ల న్యూస్ గ్రూప్ అర్థిక సహాయం



**చేవెళ్ల, నవంబర్ 15(జనంసాక్షి):** చేవెళ్ల బస్సు రోడ్డు ప్రమాదంలో తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారులకు చేవెళ్ల న్యూస్ గ్రూప్ లో ఉన్న దాతల ద్వారా రూ.4 లక్షల రెండు వేల వంద రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఇందులో భాగంగా చేవెళ్ల ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, రాఘవేందర్, మహేష్, శ్రీనివాస్, శ్రావణ్, పూర్ణ చందర్, రాజు, తదితరులు గ్రామ సర్పంచ్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# సైబరాబాద్‌లో హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ స్పెషల్ డ్రైవ్

**శేరిలింగంపల్లి, నవంబర్ 15 (జనంసాక్షి) :** సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో సైబరాబాద్ యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా శనివారం ఐదుగురు ట్రాన్స్‌జెండర్లు, 22 మంది సెక్స్ వర్కర్లను షీ టీమ్స్ విభాగం అధికారులు అదుపులోకి తీసుకున్నారు. 3 పిటా కేసుల్లో 4 గురు బాధితులను రక్షించగా, 8 మంది నిందితులను అరెస్టు చేశారు. సైబరాబాద్ షీ టీమ్స్ ఈ వారంలో మొత్తం 140 డెకాయ్ ఆపరేషన్లు నిర్వహించడం జరిగిందని విమెన్ అండ్ చిల్డ్రన్ సేఫ్టీ వింగ్ విభాగం సైబరాబాద్ డిసిపి తెలిపారు. పబ్లిక్ ప్రదేశాల్లో మహిళలతో అసభ్యంగా ప్రవర్తించిన 87 మందిని ప్రత్యక్షంగా అదుపులోకి తీసుకున్నామని, వీరిపై 82 కేసులను నమోదుచేయడం జరిగిందన్నారు. మహిళా బాధితుల నుంచి వివిధ మార్గాల ద్వారా వచ్చిన 14 ఫిర్యాదులను షీ టీమ్స్ స్వీకరించాయి. ఫ్యామిలీ కౌన్సెలింగ్ సెంటర్స్, సిడిఈడబ్ల్యు కేంద్రాలద్వారా భార్యాభర్తల మధ్య కుటుంబ వివాదాల్లో వారం రోజుల వ్యవధిలో 28 కుటుంబాలను మళ్లీ కలపడానికి కృషి చేశామన్నారు. అలాగే అవగాహన కార్యక్రమాల్లో భాగంగా యాంటి హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్, షీ టీమ్స్ సైబరాబాద్ పరిధిలో వివిధ ప్రాంతాల్లో విస్తృతంగా అవగాహన



కార్యక్రమాలను చేపట్టినట్లు తెలిపారు. మొత్తం 304 మంది ఈ అవగాహన కార్యక్రమాల్లో పాలు పంచుకోవడం జరిగిందన్నారు. వీరికి మానవ అక్రమ రవాణా (హ్యూమన్, చైల్డ్ ట్రాఫికింగ్), ఈవ్ టీజింగ్, సామాజిక మాధ్యమాల్లో వేధింపులు, బాల్య వివాహాలు, బాలల హక్కులు, బాల కార్మికత్వం, స్టాకింగ్, సైబర్ బుల్లీయింగ్, సైబర్ మోసాలు మొదలైన అంశాలపై అవగాహన కల్పించారు. మహిళ హెల్ప్‌లైన్ 181, చైల్డ్ హెల్ప్‌లైన్ 1098, డయల్ 100 ప్రాముఖ్యత, క్రైమ్స్ 1930 మొదలైన వాటి గురించి యోగాహన సదస్సులలో వివరించడం జరిగిందని డిసిపి కె. సృజన తెలియజేశారు.

# ఘనంగా ప్రపంచ డయాబెటిస్ దినోత్సవం

- అవార్డుల కార్యక్రమాన్ని నిర్వహించిన మోహన్ డయాబెటిస్ సెంటర్

**ఖైరతాబాద్, నవంబర్ 15 (జనం సాక్షి) :** ప్రపంచ డయాబెటిస్ దినోత్సవం 2025ను పురస్కరించు కుని, డాక్టర్ మోహన్ డయాబెటిస్ స్పెషాలిటీస్ సెంటర్ హైదరాబాద్‌లోని హోటల్ కినారా గ్రాండ్‌లో అవార్డుల కార్యక్రమాన్ని నిర్వహించినట్లు మోహన్ దయా బెటిస్ స్పెషాలిటీస్ సెంటర్ ఎండీ డాక్టర్ డాక్టర్ ఆర్.ఎం.అంజనా ఒక ప్రకటనలో పేర్కొ న్నారు. వారు మాట్లాడుతూ ప్రపంచ డయాబెటిస్ దినోత్సవాన్ని పురస్కరించుకుని డయాబెటిస్‌తో ధైర్యంగా పోరాడుతూ ఇతరులకు స్ఫూర్తిగా నిలుస్తున్న 'డయాబెటిస్ హీరోలను' గుర్తించినట్లు తెలి పారు. డయాబెటిస్ చాంప్(టైప్-1 డయాబెటిస్ - 10 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలు) డయాబెటిస్ అంబాసిడర్లు(10 సంవత్స రాల కంటే ఎక్కువ నిబద్ధతతో ఉన్న నమ్మకమైన రోగులు) డయాబెటిస్ వారియర్స్(90 ఏళ్లు పైబ డిన రోగులను (ప్రేరేపించడం) డయాబెటిస్‌పై విజ యం(చాలా సంవత్సరాలుగా ఎటువంటి సమస్య లు లేకుండా హెచ్ బిఎ-1సీ నిర్వహించడం), డయాబెటిస్ బడ్డీ(డయాబెటిస్ గురించి అవగా హన కల్పించడంలో సహాయపడిన వ్యక్తులు) అనే ఐదు అర్థవంతమైన విభాగాలలో వివిధ రంగాలకు చెందిన రోగులను సత్కరించినట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన డైట్ ఎక్స్ పోలో ఆచరణాత్మక పోషకాహార చిట్కాలు, ఆరో గ్యకరమైన ఆహార ఎంపికలను ప్రదర్శించినట్లు తెలిపారు. నగరంలోని ఎ.ఎస్. రావు నగర్, దిల్‌షు ఖ్‌నగర్, దోమలగూడ, ఈస్ట్ మారేడ్‌పల్లి, జూబ్లీహి ల్స్ మరియు కూకట్‌పల్లి శాఖల ద్వారా తన సేవలను విస్తరిస్తోందన్నారు.

## పేకాట ఆడితే కఠిన చర్యలు తప్పవు

తాండూరు నవంబర్ 15(జనంసాక్షి) పేకాట ఆడుతున్న 5 గురిపై కేసు నమోదు చేసినట్లు యాలాల ఎస్ఐ విఠల్ రెడ్డి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా యాలాల ఎస్ఐ విఠల్ రెడ్డి మాట్లాడుతూ శుక్రవారం రాత్రి 11గంటల సమయంలో యాలాల మండలం పగిడిపల్లిలో పిల్లికంద్ల రాములు, అప్పగిరి పవన్ కుమార్, ఎర్ర పకీరప్ప, కొండి వెంకటేష్, కొండి ఏసులు పేకాట ఆడుతున్నట్లు సమాచారం మేరకు దాడులు నిర్వహించినట్లు తెలిపారు. ఈ మేరకు వారిని అదుపులోకి తీసుకుని.. వారి వద్ద నుంచి రూ. 5వేల నగదు, పేకాట ముక్కలను సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ



నిషేధిత పేకాట ఆడితే చర్యలు తప్పని హెచ్చరించారు.

## చిన్నారుల కన్నీళ్లను తుడిచిన పట్లోళ్ల కార్తీక్ రెడ్డి

**యాలాల నవంబర్ 15(జనంసాక్షి) :** చేవెళ్ల బస్సు ప్రమాదంలో తల్లిదండ్రులను కోల్పోయి ఒంటరిగా మిగిలిన ఇద్దరు చిన్నారుల కోసం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ముందుకు వచ్చి ఉదారత చూపారు. వికారాబాద్ జిల్లా యాలాల్ మండలం హాజీపూర్ గ్రామానికి చెందిన బందప్ప, లక్ష్మీ దంపతులు అమానుష ప్రమాదంలో మృతిచెందడంతో వారి కుమార్తెలైన భవానీ, శివలీల అనాథలయ్యారు. ఈ ఘటన వివరాలు "చేవెళ్ల న్యూస్" వాట్సాప్ గ్రూపులో సుమన్ టీవీ వీడియో చూసి చర్చకు రావడంతో చిన్నారుల పరిస్థితి అందరినీ కలిచివేసింది. పరిస్థితిని తెలుసుకున్న కార్తీక్ రెడ్డి పిల్లల భవిష్యత్తు, చదువు, సంరక్షణ కోసం రూ.2లక్షల ఆర్థిక సహాయం అందించారు. అలాగే చేవెళ్ల ప్రజలందరు మరియు మీడియా రిపోర్టర్లు ముందుకు వచ్చిఈ సేవా కార్యక్రమం చేశారు. గ్రూప్ సభ్యులతో పాటు స్థానిక ప్రజల ప్రశంసలను పొందుతోంది. ఇలాంటి మానవీయ స్పందన సమాజానికి ఆదర్శంగా నిలుస్తుందని సభ్యులు అభిప్రాయపడ్డారు. చిన్నారుల భవిష్యత్తుకై మరింత మంది ముందుకు రావాలని "చేవెళ్ల న్యూస్" గ్రూప్ తరఫున పట్లోళ్ల కార్తీక్ రెడ్డి పిలుపునిచ్చారు. అదే సమయంలో వారి తరఫున కార్తీక్ రెడ్డి కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. చేవెళ్ల ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు. రాఘవేందర్, మహేష్, శ్రీనివాస్, శ్రావణ్, పూర్ణచందర్, రాజు, తదితరులు గ్రామ సర్పంచ్ గ్రామస్తులు పాల్గొన్నారు.

### పండిత పరిషత్తు బొంరాస్ పేట

# నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

### నూతన మండలాధ్యక్షుడుగా మాధవరెడ్డి



**బొంరాస్ పేట, నవంబర్ 15 (జనంసాక్షి):** రికగ్నైజ్డ్ ఉపాధ్యాయ పండిత పరిషత్ అనే ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో కొడంగల్ పట్టణంలో సర్వసభ్య సమావేశాన్ని శనివారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ మానుపురి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి ఎజాజ్ అహ్మద్, గౌరవాధ్యక్షులు కరుణాకర్ మాట్లాడుతూ 1/2005 ఆక్ట్ రద్దు చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. ఎంతో మంది తెలుగు, హిందీ ఉపాధ్యాయులు భాషా పండితులుగా అనేక సంవత్సరాలుగా పాఠశాలల్లో విధులు నిర్వహించారు. చివరికి 2024 సంవత్సరంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం భాషా పండితులను పదోన్నతులు కల్పించింది. ఈ చారిత్రాత్మక పదోన్నతులు కల్పించిన ప్రభుత్వానికి ఎన్ని ధన్యవాదాలు చెప్పినా తక్కువే. అలాగే 2005 నుండి 2024 వరకు ఎంతో మంది భాషా పండితులుగా చేసిన కాలానికి ప్రతిఫలంగా నోషనల్ బెనిఫిట్ ఇవ్వాలి. మిగిలిపోయిన భాషా పండితులకు పదోన్నతులు కల్పించాలని ప్రాథమిక పాఠశాలలో భాషా పండితులను నియోక్తి చేయాలన్నారు. అనంతరం బొంరాస్ పేట మండల నూతన కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. మండల అధ్యక్షులుగా మాధవరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కే.నరసింహులు, మహిళా అధ్యక్షులుగా రిజ్వాన, కోశాధికారిగా కృష్ణ ఎన్నిక కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గుంజా వెంకటయ్య, సత్యనారాయణ, నర్సింగ్, కోశాధికారి మహేందర్, ఉపాధ్యాయులు బాలరాజ్, రేణుకా బాయి, సమీనా కౌసర్, పుష్పలత, అలీ భాష, జి.చంద్రకాంత్, చంద్రకళ బాయి, వేనయ్య, గోవర్ధన్, విజయలక్ష్మి, ప్రమీల,శుక్లా దేవి, ధనలక్ష్మి, రత్నాకల, శ్రీనివాసులు, మాధవరెడ్డి, నర్సింలు, రిజ్వాన, కృష్ణ, వినయ్ కుమార్, యాదగిరి, రత్నమాల, గోవర్ధన్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి పట్టం కట్టిన జూబ్లీహిల్స్ ప్రజలు

### నవీన్ యాదవ్ గెలుపు చారిత్రాత్మకం

### కాంగ్రెస్ యువ నాయకులు కొత్తపేట రాఘవేందర్

**దోమ నవంబర్ 15 జనం సాక్షి :** రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధికి జూబ్లీహిల్స్ నియోజకవర్గం ప్రజలు పట్టం కట్టారని దోమ మండల కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కొత్తపేట రాఘవేందర్ అన్నారు. జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజారిటీతో గెలుపొందడం పట్ల కొత్తపేట రాఘవేందర్ హర్షం వ్యక్తం చేశారు. నవీన్ యాదవ్ గెలుపు చారిత్రాత్మకమని అన్నారు. ప్రజా పాలనలో నవీన్ యాదవ్ సారథ్యంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా విజయం సాధిస్తామని కొత్తపేట రాఘవేందర్ తెలిపారు.



# పీర్జాదిగూడ ప్రగతికి నమూనా..!

### పరిశోధన విద్యార్థులతో జరిగిన ముఖాముఖిలో మాజీ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి

**బోడుప్పల్ - జనంసాక్షి :** తెలంగాణ రాష్ట్రంలో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ ప్రగతికి నమూనా అని మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి అన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం భౌగోళిక శాస్త్ర విభాగం, ఐసిఎస్ఎస్ఆర్ సౌజన్యంతో దేశ వ్యాప్తంగా ఎంపిక చేసిన సుమారు 30 మంది (దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన) పరిశోధన విద్యార్థులు, వివిధ యూనివర్సిటీల అధ్యాపకులు, ఉద్యోగులు శనివారం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో జరిగిన అభివృద్ధి పనులను పరిశీలించారు. అనంతరం పరిశోధన విద్యార్థులతో జరిగిన "స్టూడెంట్స్ విత్ మేయర్" ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి కార్పొరేషన్ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను సమగ్రంగా వివరించారు. ముఖ్యంగా పార్కులు, తడి, పొడి చెత్త సేకరణ, ఇంటిగ్రేటెడ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ పార్కు, వైకుంఠధామం, కోవిడ్ సెంటర్ నిర్వహణ, వార్డు ఆఫీసర్స్ వ్యవస్థ, సెట్విన్ బ్రాంచ్ ఏర్పాటు, విద్యావాలంటీర్ల నియామకంతో పాటు ప్రజల భాగస్వామ్యం తో చేపట్టిన అనేక అభివృద్ధి పనులు, వాటి వలన ప్రజలకు కలుగుతున్న మేలును మాజీ మేయర్ దేశంలోని వివిధ విశ్వవిద్యాలయాలకు చెందిన పరిశోధన



విద్యార్థులకు వివరించడంతో పాటు విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు మాజీ మేయర్ సమాధానాలు చెప్పారు. ప్రజలకు సేవ చేయాలనే తమ సంకల్పం ఉంటే ప్రభుత్వ సహకారంతో అనేక అభివృద్ధి పనులు చేయొచ్చన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్, పురపాలక శాఖ మాజీ మంత్రి కేటీఆర్ రాష్ట్రంలోని స్థానిక సంస్థలకు ప్రత్యేక నిధులు ఇచ్చి అభివృద్ధి పనులను ప్రోత్సహించడం జరిగిందన్నారు. ఈ క్రమంలోనే పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో అనేక అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి వైకుంఠదామాను వీక్షించి, అందులో ప్రజలకు అందిస్తున్న సౌకర్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో పరిశోధన విద్యార్థుల ఫీల్డ్ విజిట్, ట్రైనింగ్ కో-ఆర్డినేటర్ ఉషా, డా. సుదర్శన్, వివిధ రాష్ట్రాలకు/విశ్వవిద్యాలయాలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.